ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 273 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్: సి యం శ్రీనివాస్

గురువారం 6 జూన్ 2024

## ఏపీ అసెంబ్లీని రద్దు గవర్నర్ నోటిఫికేషన్



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:**
ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలవగా, టీడీపీ కూటమి ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి పదవికి జగన్ నిన్ననే రాజీనామా చేయగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నేడు ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు.
వాస్తవానికి ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి జూన్ 16 వరకు ఉన్నప్పటికీ, ఎన్నికల ఫలితాలు రావడం, వైసీపీ ఓటమిపాలవడంతో అసెంబ్లీని రద్దు చేయకతప్పలేదు. ఆర్టికల్ 174 అనుసరించి, రాష్ట్ర క్యాబినెట్ సిఫారసుతో గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఎన్డీఏ పక్ష నేతగా మోదీ ఏకగ్రీవ ఎన్నిక.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జూన్ 05:
ఎన్నికలోక్‌సభ ఎన్నికల ఫలితాల వెల్లడి తర్వాత ఎన్డీయే కూటమి నేతలు ఈరోజు ఢిల్లీలో సమావేశమయ్యారు. ఢిల్లీలో ప్రధాని మోదీ నివాసం 7 ఎల్‌కేఎంలో జరిగిన ఈ సమావేశంలో మోదీతో పాటు బీజేపీ నేతలు అమిత్ షా, జేపీ నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేలో పాటు కూటమిలోని పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్డీయే నేతల సమావేశంలో తీర్మానం కూడా చేశారు. మోదీ సార్థ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎన్డీయే నేతలు పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తెలిపారు
వికసిత్ (అభివృద్ధి చెందిన) భారత్‌పై ప్రధాని



మోదీకి స్పష్టమైన విజన్ ఉందని ఎన్‌డీఏ భాగస్వాములు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం గర్వించేలా చేయడంలో ప్రధాని మోదీ పాత్రను వారు కొనియాడారు. ఇక, ఈ సమావేశంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు, ఉమ్మడి అజెండా అంశాలపై చర్చించారు.
ఇక, త్వరలోనే ఎన్డీయే ముఖ్య నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారని సంబంధిత వర్గాలు టైమ్స్ నౌకి తెలిపాయి. ప్రధాని నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, జేడీయూ నేత నితీశ్ కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సహా పలువురు నేతలు రాష్ట్రపతిని కలిసి.. తమ ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు.

మిగతా 2లో



## ప్రభుత్వ సలహాదారు సజ్జల రాజీనామా.!

ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి జూన్ 05: ఏపీలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం దిగిపోవడంతో ప్రభుత్వ ప్రధాన సలహాదారు పదవికి సజ్జల రామకృష్ణా రెడ్డి రాజీనామా చేశారు. ఆయనతో పాటు జగన్ ప్రభుత్వంలో నియమితులు అయిన మరో 20 మంది కూడా ప్రభుత్వ సలహాదారు పదవులకు రాజీనామాలు చేశారు. ఈ లేఖలను వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి పంపారు. జగన్ ప్రభుత్వంలో ప్రధాన సలహాదారుగా సజ్జల రామకృష్ణా రెడ్డి వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆయన వైఎస్ఆర్ సీపీకి ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారు. ఇంకా జాతీయ మీడియా సలహాదారుగా దేవులపల్లి అమర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్గా హేమచంద్రారెడ్డి ఉన్నారు. వీరంతా ఇప్పటికే తమ రాజీనామాలు సమర్పించారు. ఫలితాలు వచ్చిన వెంటనే టీటీడీ ఛైర్మన్ పదవికి భూమన కరుణాకర్ రెడ్డి రాజీనామా చేశారు. తనను రిలీవ్ చేయాలని సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు పదవీ కాలాన్ని పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి దరఖాస్తు పంపించారు. అలాంటిది తనను రిలీవ్ చేయాలని తుమ్మా విజయ్ తాజాగా దరఖాస్తు చేసుకున్నారు.

# కూటమిని గెలిపించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు.!


**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:**
ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కీలక మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ఉన్నత భవిష్యత్ కోసం పనిచేస్తామని చంద్రబాబు ప్రకటించారు. "కూటమిని గెలిపించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం శాశ్వతం. రాజకీయాలు శాశ్వతం కాదు. ఐదేళ్లుగా ప్రజాస్వామ్య వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు. అమెరికాలో ఉన్నవారు కూడా వచ్చి తపనతో ఓటు వేశారు. ఉపాధి పనుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినవారు కూడా వచ్చి ఓటు వేశారు. వైసీపీకి 39.35 శాతం పోలయ్యాయి" అని చంద్రబాబు అన్నారు. "మెజారిటీల్లో ఒకప్పుడు కుప్పం, సిద్ధిపేట పోటీపడుతుండేవి. ఇప్పుడు చరిత్రలో చూడని మెజారిటీ వచ్చింది. రాష్ట్రం బాగుపడాలని వచ్చి ఓటు వేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు 200 సీట్లు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ ఊహించని విధంగా వచ్చాయి. పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నిక ఇది. ఇంత చరిత్రాత్మక ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. టీడీపీకీ 45.6 శాతం, వైసీపీకి 39.37 శాతం ఓట్లు వచ్చాయి. అవినీతి అరాచకాలతో పనిచేస్తే ఇలాంటి ఫలితాలే వస్తాయి. ఐదేళ్లు మా కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉండాలి. మా కార్యకర్తల కంట్లో నిద్రలేని పరిస్థితి తెచ్చారు. మీడియా సహా రాష్ట్ర ప్రజలు అందరికీ కృతజ్ఞతలు" అని చంద్రబాబు అన్నారు. కూటమి ఘనవిజయంపై ప్రజలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. " నా సుధీర్ఘ రాజకీయ యాత్రలో గడిచిన ఐదేళ్ల లాంటి పాలన ఎప్పుడూ చూడలేదు. వ్యవస్థలను ఎలా నిర్వీర్యం చేశారో చూశాం. రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే నా ధ్యేయం. మరింత బాధ్యతతో మనమంతా కలిసి పనిచేయాలి" అని చంద్రబాబు అన్నారు. "భావితరాల భవిష్యత్ కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీలు శాశ్వతం. సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు ఆశీర్వదిస్తారు. ఇంత చరిత్రాత్మక ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉన్నవారు కూడా తపనతో వచ్చి ఓటు వేశారు. పక్క రాష్ట్రాలకు కూలి పనుల కోసం వెళ్లిన వాళ్లు కూడా రాష్ట్రం బాగుపడాలని వచ్చి ఓటు వేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నిక ఇది" అని చంద్రబాబు అన్నారు. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్య విజయం అని చంద్రబాబు నాయుడు



అభినందించారు. "మా కార్యకర్తల కంట్లో నిద్ర లేని పరిస్థితి తెచ్చారు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. రాష్ట్రంలో పార్టీ కోసం ప్రాణాలు వదిలే పరిస్థితి చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్య విజయం. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. టీడీపీకి 45.6 శాతం, 39.37 శాతం వైసీపీకి ఓట్లు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేస్తే ఇలాంటి ఫలితాలే వస్తాయి. ఐదేళ్లు మా కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు. " అని చంద్రబాబు అన్నారు. మీడియాను కూడా ఐదేళ్లపాటు ఇబ్బంది పెట్టారని నారా చంద్రబాబు అన్నారు. " ప్రజాస్వామ్యమే సిగ్గుతో తలదించుకునే పరిస్థితి తెచ్చారు. అధికారం ఉంటే ఎవరినైనా ఏదైనా చేయవచ్చనే దాడులు చేశారు. విశాఖకు వెళ్తే పవన్‌ను వెనక్కి పంపివేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్టులు చేశారు. సహజ సంపదను విచ్చలవిడిగా దోచుకున్నారు. అడ్డొచ్చిన వారిపై దాడులు చేసి బెదిరించారు. నేను మిగులు విద్యుత్ తీసుకొస్తే వైసీపీ నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపారు. గడిచిన ఐదేళ్లలో 30 ఏళ్ల డ్యామేజ్ జరిగింది" అని చంద్రబాబు పేర్కొన్నారు. తాము పాలకులం కాదు.. సేవకులం అని నిరూపిస్తామని చంద్రబాబు అన్నారు. " మా ఎన్నికల మేనిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందనే పవన్ కృషి చేశారు. అందుకే కూటమిలో బీజేపీ భాగస్వామ్యమైంది. పొరపాట్లు లేకుండా ముగ్గురం కలిసి పనిచేశాం. సమష్టి కృషితో విజయం సాధించగలిగాం" అని పేర్కొన్నారు. తనకు, తన కుటుంబానికి జరిగిన అవమానాన్ని భరించలేకపోయానని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు. " నాపై బాంబులతో దాడి చేసినప్పుడు కూడా బాధపడలేదు. మళ్లీ సీఎంగానే వస్తానని ఆనాడు అసెంబ్లీలో ప్రతిజ్ఞ చేశా. నా ప్రతిజ్ఞను నిజం చేయడానికి ప్రజలు కూడా తోడ్పడ్డారు. నాపై నమ్మకం పెట్టుకున్న వారికి చక్కటిదారి చూపిస్తా" అని చంద్రబాబు అన్నారు.

# వైసీపీ కంచుకోట రాయలసీమ కు బీటలు..!

ఆంధ్ర ప్రగతి రాయలసీమ జూన్ 05:
వైసీపీకి రాయలసీమ కంచుకోట లాంటిది. సీమలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు, ఫ్యాను పార్టీకి గట్టి పట్టున్న జిల్లాలు. సింపుల్‌గా చెప్పాలంటే వైసీపికి బ్యాక్‌బోన్ లాంటిది రాయలసీమ. 2019 ఎన్నికల్లో రాయలసీమలోని 52 అసెంబ్లీ సీట్లకు గాను ఏకంగా 49 సీట్లు గెలిచింది వైసీపీ. ఆ ఎన్నికల్లో వైసీపీకి లభించిన ఘన విజయం వెనుక రాయలసీమ పాత్ర ఎంతో ఉంది. ఇక 2014లో కూడా రాయలసీమ నుంచి వైసీపీకి 30 అసెంబ్లీ సీట్లు వచ్చాయి. అంటే సీమలో అప్పుడు కూడా మెజారిటీ స్థానాలను వైసీపీనే గెలుచుకుంది.
అయితే ఈసారి కూటమి ప్రభంజనంతో వైసీపీ కంచుకోట కాస్తా ఖాళీ కోటగా మారిపోయింది. కూటమి సునామీతో రాయలసీమలో ఫ్యాన్ పార్టీ రెక్కలు విరిగి కూలబడ్డ పరిస్థితి వచ్చింది. వాళ్లు వేసుకున్న లెక్కలు తారుమారు అయ్యాయి. ఈసారి రాయలసీమలోని 52 సీట్లలో కేవలం ఏడు సీట్లకే పరిమితమైంది వైసీపీ. ఇక వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లకు గాను 9 సీట్లను 2014లో వైసీపీ గెలిచింది. 2019 జిల్లాలోని మొత్తం 10 సీట్లను గెలిచి



క్లీన్‌స్వీప్ చేసింది. అలాంటి కడప జిల్లాలో.. 7 సీట్లను ఈసారి కూటమి గెలవడం, వైసీపీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. కేవలం బద్వేలు, రాజంపేట, పులివెందుల నుంచి మాత్రమే వైసీపీ అభ్యర్థులు నెగ్గారు. ఇక ఉమ్మడి చిత్తూరులో రెండు సీట్లు తంబళ్లపల్లి, పుంగనూరు, ఉమ్మడి కర్నూలులోని ఆలూరు, మంత్రాలయంలో మాత్రమే ఉనికిని చాటుకుంది వైసీపీ. వైసీపీకి కంచుకోటగా ఉన్న రాయలసీమ, ఇప్పుడు కూటమి చేతికి చిక్కింది. సీమ షాక్‌తో వైసీపీ ఇప్పట్లో కోలుకునేలా లేదు.

## షర్మిల ఎఫెక్ట్ తో సీమలో కొట్టుకుపోయిన ఫ్యాన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:
ఫ్యాన్"షర్మిల ప్రభావం మాపై ఉండదు. అసలు ఆమె మాకు పోటీనే కాదు"- అని రెండు మాసాల కిందట వైసీపీ కీలకనాయకుడు.. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్య ఇది!కానీ, ఈ అంచనానే వైసీపీని దారుణంగా దెబ్బతీసింది. ముఖ్యంగా వివేకానందరెడ్డి దారుణ హత్య.. విషయం.. సొంత సోదరి షర్మిలకు అన్యాయం చేశారన్న ఆవేదన కూడా.. ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల కడప నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆమె ఓడిపోవచ్చు. గెలవచ్చు..కానీ, ఇక్కడ షర్మిల ప్రభావం సీమ ప్రాంతంలో వైసీపీకి తీవ్ర ఎదురు దెబ్బ తగిలింది. ఇది ఎదురు దెబ్బ అని వైసీపీ నాయకులు చెబుతున్నా.. కాదు, బొక్క బోర్లా పడిపోయింది. 49 మంది ఎమ్మెల్యేలను గంప గుత్తగా గెలుచుకున్న వైసీపీ.. ఇప్పుడు కేవలం 7 స్థానాల్లో



దిగజారిపోవడం.. వైసీపీకి నిజంగానే కోలుకోలే ని దెబ్బగానే పరిణామంగానే గమనించాలి. ఎందుకంటే.. ఆది నుంచి కూడా వైసీపీ సీమపైనే ఆధారపడింది. కానీ, ఇక్కడే షర్మిల కుంభస్థలాన్ని కదలించేశారు.
షర్మిల ఆది నుంచి కూడా.. సీమ జిల్లాలను టార్గెట్ చేసుకుని కన్నీరుపెట్టుకున్నారు. కొంగుపట్టి ఓట్లు అభ్యర్థించారు. ఇది బాగా వర్కవుట్ అయిన విషయం తాజాగా వచ్చిన ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. వైసీపీకి కంచుకోటల వంటి నియోజకవర్గాలు పాణ్యం, నంద్యాల జిల్లాలో టిడిపి స్విఫ్ చేసింది. 52 స్థానాలు ఉన్న సీమలో 45 వరకు కూటమి పార్టీలు విజయం సాధించాయి. మరీ ముఖ్యంగా వైసీపీకి అత్యంత బలమైన ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించింది. ఇదీ.. సంగతి!! ఈ ఎఫెక్ట్ పూర్తిగా షర్మిలదేనని చెప్పాలి.

# నాయకుల మాటలు నమ్మి మోసపోయిన వాలంటీర్లు..!

-రాజీనామా చేసి తప్పు చేశారా.
-ప్రభుత్వం మారింది..తిరిగి తీసుకుంటారా.?
-కొత్తవారిని తీసుకునే ఆలోచనలో తెలుగుదేశం.
-తెలుగుదేశం ప్రభుత్వం లో వాలంటరీ కి నెలకు 10 వేలు జీతం.
-తెలుగుదేశం నాయకులకు డిమాండ్ పెరిగిందా.?



ఆంధ్ర ప్రగతినంద్యాల జూన్ 05:

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకపోవడంతో వచ్చిన ఉద్యోగం,తక్కువ జీతం వచ్చినా సంతృప్తి చెందారు వాలంటీర్లు.వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చింది.మూడేళ్లుగా ఉద్యోగాలు లేని నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాకపోవడంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.జీతం తక్కువగా వున్నా భవిష్యత్తులో జీతాలు పెరుగుతాయని ఆశతో వుండేవారు.మూడేళ్లుగా వచ్చిన జీతాలతో నెట్టుకొచ్చేవారు..వార్డుల్లో వాలంటరీ లకు ,ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి.రాజకీయ నాయకులు వాలంటరీ లా సేవలు ఎన్నికల్లో ఉపయోగపడతాయని భావించారు.పసిగట్టిన ప్రతిపక్షం ఎన్నికల్లో వాలంటరీ సేవలు ఉపయోగించుకో వద్దని ఎన్నికల అధికారులకు పిర్యాదు చేశారు.ఎన్నికల్లో వాలంటరీ లను ఉపయోగించరాదని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వాలంటరీ లను కొందరు రాజకీయనాయకులు మభ్య పెట్టీ రాజీనామాలు చేయండి వచ్చేది మన ప్రభుత్వమే తిరిగి మీ ఉద్యోగాలు మీకే వస్తాయని నమ్మబలికారు. నేతల మాటలు విన్న కొందరు వాలంటీర్లు రాజీనామాలు చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది,ప్రచారాలు జరిగాయి,పోలింగ్ జరిగింది.ఫలితాలు రావడం దారుణంగా వైసిపి ప్రభుత్వం ఓటమి పాలు కావడంతో వాలంటరీ లకు వణుకు మొదలైంది.తెలుగుదేశం ప్రభుత్వం వాలంటరీ లకు నెలకు 10 వేలు జీతం ఇస్తామని ప్రకటించడంతో రాజీనామాలు చేసి ఉన్న ఉద్యోగం పోయిందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజీనామాలు చేసిన వాలంటరీ లను తిరిగి తీసుకునే ఆలోచన తెలుగుదేశం నాయకులకు కనిపించడంలేదు. తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలు చెప్పిన వారికే ఇచ్చే ఆలోచన కనిపిస్తుంది.రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం అనంతరం వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే కొందరు ఆశావహులు తెలుగుదేశం నాయకుల ను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం.ఫలితాలు వచ్చి రెండు రోజులు కాకముందే టిడిపి క్రింది స్థాయి నాయకులకు డిమాండ్ పెరిగింది.తెలుగుదేశం ప్రభుత్వం పాటవారికి అవకాశం కల్పిస్తారా, కొత్తవారిని తీసుకుంటారో తెలియాల్సి వుంది.నాయకుల మాటలు నమ్మి మా జీవితాలు నాశనం అయ్యాయని కొందరు ఆరోపిస్తున్నట్లు సమాచారం. నాయకుల స్వార్థానికి బలి కావడమంటే ఇదేనేమో.వాలంటరీ ల జీవితాలు బాగుపడాలని ఆశిద్దాం.

# గుడ్ బై!

-కొడాలి శకం ముగిసింది -ఇక రాజకీయాలకు స్వస్తి
-అయోమయంలో క్యాడర్ -ఆగిన వాటర్ ట్యాంకులు
-సోషల్ గ్రూపుల రిమూవ్ -దారుణ పరాజయ ఫలితం



గుడివాడ **ఆంధ్ర ప్రగతి జూన్ 05:**

గుడివాడ రాజకీయాలకు మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని గుడ్ బై చెప్పినట్టుగా ప్రచారం జరుగుతోంది. 20ఏళ్ళ పాటు కొనసాగిన కొడాలి నాని శకం ఇక ముగిసిందనే చెప్పవచ్చు. ఆయన రాజకీయాలకు స్వస్తి పలకడంతో వైసీపీ క్యాడర్ అయోమయంలో పడిపోయింది. 1999లో జరిగిన గుడివాడ అసెంబ్లీ ఎన్నికల్లో అన్న టీడీపీ తరపున పోటీ చేసిన ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ విజయానికి కృషి చేసిన కొడాలి నాని, ఆ ఎన్నికల్లో ఆయనను గెల్పించలేకపోయారు. విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి రావి హరిగోపాల్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయకుండానే రోడ్డు ప్రమాదంలో మరణించారు. 2000లో జరిగిన ఉపఎన్నికల్లో హరిగోపాల్ సోదరుడు రావి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004 ఎన్నికల నాటికి రావి వెంకటేశ్వరరావు స్థానంలో కొడాలి నాని టీడీపీ సీటును సంపాదించి, మాజీ మంత్రి, బీసీ నేత కఠారి ఈశ్వర్ కుమార్ పై 8,864ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. 2009 ఎన్నికల్లోనూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొడాలి నాని 2వ సారి కూడా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో పీఆర్పీ అభ్యర్థిగా పోటీ చేసిన రావి వెంకటేశ్వరరావు 28వేల 328 ఓట్లతో 3వ స్థానంలో నిలిచారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావుపై 17వేల 630 ఓట్ల మెజార్టీతో కొడాలి నాని విజయం సాధించారు. 2014 నాటికి కొడాలి నాని వైసీపీలో చేరారు. టీడీపీ నుండి బయటకు వెళ్ళిన రావి వెంకటేశ్వరరావు తిరిగి సొంత గూటికి చేరి అదే పార్టీ నుండి కొడాలి నానిపై పోటీకి దిగారు. ఈ ఎన్నికల్లో కొడాలి నాని 11వేల 537 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. 2019 ఎన్నికల్లోనూ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొడాలి నాని, టీడీపీ అభ్యర్థి దేవినేని అవినాష్ పై 19వేల 479 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మూడుసార్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేగానే ఉన్న కొడాలి నాని 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవిని కూడా చేపట్టారు. మూడున్నరేళ్ళ తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో పదవిని కోల్పోయిన కొడాలి నాని ఎమ్మెల్యేగానే వ్యవహరిస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో 5వ సారి విజయం కోసం వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొడాలి నాని, టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము చేతిలో దారుణ పరాజయాన్ని చవిచూశారు. ఈ ఎన్నికల్లో 53,040 ఓట్ల రికార్డు మెజార్టీతో వెనిగండ్ల గెలుపొంది కొడాలి నాని వరుస విజయాలకు బ్రేకులు వేశారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెల్చిన కొడాలి నానికి వరుసగా వచ్చిన మెజార్టీలను కలిపితే 57వేల 510 ఓట్లు కాగా 5వ సారి పోటీ చేసి 53వేల 040 ఓట్ల మైనస్ ను కొనితెచ్చుకున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడనుంది. వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమై ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్ధకంగా మార్చేసుకుంది. గుడివాడలో దారుణ పరాజయం తర్వాత కొడాలి నాని ఇక రాజకీయాలకు దూరమవ్వాలనే ఆలోచనకు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే మంచినీటి ట్యాంకర్లను ఆపివేయాలని తన అనుచరులకు చెప్పినట్టుగా సమాచారం. అలాగే సోషల్ మీడియాలో ఉన్న వాట్సాప్, ఫేస్ బుక్ వంటి అకౌంట్లను రిమూవ్ చేయాలని కూడా చెప్పినట్టు తెలిసింది. దీన్నిబట్టి ఇక గుడివాడ రాజకీయాల గురించి కొడాలి నాని ఏ మాత్రం దృష్టి పెట్టే పరిస్థితులు కన్పించడం లేదు. గుడివాడలో దారుణ పరాజయం ఫలితంగానే కొడాలి నాని ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా చెప్పుకుంటున్నా, వాస్తవానికి దానివెనక ఎన్నో కారణాలున్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే వైసీపీ క్యాడర్ ద్వారా గుడివాడ ప్రజలకు కొడాలి నాని ఎటువంటి సంకేతాలు పంపుతారన్నది చర్చనీయాంశంగా మారింది.

# చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణ స్వీకారానికి వెళతా...

## ఆ తర్వాత ప్రత్యేక హెూదాపై మాట్లాడుతా!: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఆంధ్ర ప్రగతి జూన్ 05:**
టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారన్నారు. అయితే ఈ అంశంపై పార్టీలో చర్చించాక చంద్రబాబుతో మాట్లాడుతామన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా చట్టబద్ధతతో కూడుకున్న హామీ అని వెల్లడించారు. తాను కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకే నడుచుకుంటానని వ్యాఖ్యానించారు.
ఏపీలో ఎన్డీయే కూటమి విజయం సాధించింది. చంద్రబాబు త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగా రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని గతంలోనే చెప్పానని గుర్తు చేశారు

# ఎన్డీఏ పక్ష నేతగా మోదీ ఏకగ్రీవ ఎన్నిక.!

(మొదటి పేజి తరువాయి)

అయితే ఈ సమావేశం ముగిసిన తర్వాత చంద్రబాబు తిరిగి టీడీపీ నేత గల్లా జయదేవ్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలైన జేడీయూ, టీడీప మద్దతు చాలా కీలకం కానుంది. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్, చంద్రబాబులు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారారు. అయితే వీరిని ఇండి కూటమి నేతలు కూడా సంప్రదిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి.
ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు స్పందిస్తూ.. " సమావేశం బాగా బాగుంది. ఎన్డీయేలో భాగం కాకపోతే ఎన్నికల్లో ఎలా కలిసి పోటీ చేస్తాం. మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. మీకెందుకు సందేహం?" అని చెప్పారు.
ఇక, ఎన్డీయేలో 16 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా ఉన్న టీడీపీ కేంద్రంలో ఆ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కూడా కీలకంగా వ్యవహరించనుంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు నాయుడు కొన్ని డిమాండ్లను బీజేపీ వద్ద ఉంచినట్టుగా కూడా తెలుస్తోంది. లోక్‌సభ స్పీకర్ పదవితో పాటు నాలుగైదు మంత్రి పదవులు, ఏపీకి సాయంపై హామీని.. చంద్రబాబు బీజేపీ నుంచి ఆశిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది.

# డ్రగ్స్ కేసు ఎఫెక్ట్... 'మా' నుంచి నటి హేమ సస్పెన్షన్?



**హైదరాబాద్ ఆంధ్ర ప్రగతి జూన్ 05:**
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టైన నటి హేమను తమ సంస్థ నుంచి సస్పెండ్ చేయాలని 'మా' దాదాపు నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఆమెపై చర్యలు తీసుకోవాలని పలువురి నుండి డిమాండ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో హేమను సస్పెండ్ చేయాలని కమిటీ కూడా భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆమె సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేసే యోచనలో 'మా' కమిటీ ఉంది.'మా' అధ్యక్షుడు మంచు విష్ణు రేపు అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. హేమను సస్పెండ్ చేయడంపై సభ్యుల అభిప్రాయాలు కోరగా... మెజార్టీ సభ్యులు సస్పెండ్ చేయాలని చెప్పినట్లుగా తెలుస్తోంది. అమెకు క్లీన్ చిట్ వచ్చే వరకు సస్పెండ్ చేయాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.

# ప్రభుత్వాలు మారినా..

## జర్నలిస్టుల తలరాతలు మారడం లేదా..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**

రాజకీయ నాయకులు ఎన్నికలు వచ్చినా,చిన్న అభివృద్ధి చేసినా,నిధులు మంజూరైన,పథకాలు పంపిణీ చేసినా,భూమి పూజ చేసినా,ప్రారంభోత్సవాలు జరిగినా,సమావేశాలు,ప్రెస్ మీట్ లు జరిగినా,ప్రతి పక్షాలను విమర్శించాలన్నా ముందు గుర్తుకు వచ్చేది మీడియా.అన్నా నమస్తే ..అక్కడ అది,ఇక్కడ ఇది వుంది త్వరగా రండి అన్నా అంటూ ప్రేమలు ఒలకపోస్తారు.రాజకీయ నాయకుల పిలుపు రావడం ఒక్క క్షణం హడావిడి చేసి కుటుంబసభ్యులు ఏమైనా చెపితే నాకు అర్జంట్ మీటింగ్ వుంది,ఎంపి పిలిచాడని,ఎమ్మెల్యే పిలుస్తున్నారని కాసింత కసురుకుంటూ ఇంట్లో ఉన్న గల్లా పెట్టలో ఒక వందో రెండు వందలో పెట్టుకొని బండికి పెట్రోల్ పోసుకొని తీరా వెళితే అక్కడ నాయకులు ఒక గంట ఉండండి కార్యకర్తలు తో మాట్లాడుతున్నాం అంటూ చెప్పుకొస్తారు.ఒక అరగంట ప్రెస్ మీట్ వారికి నచ్చిన విధంగా నవ్వుతూ చెపుతూ అన్నా వార్త బాగా రావాలన్నా, మీది ఏ ఛానల్, ఏ పేపర్ అన్నా అంటూ కొత్తగా వచ్చిన వారిని ప్రత్యేకంగా పలకరించడంతో కొత్తగా వచ్చిన వారు కొత్తలో అబ్బా నన్ను ప్రత్యేకంగా నాయకులు పాలకరించారని వారి ఆనందానికి హద్దులు ఉండవు.కొద్దిరోజులు పోయిన తర్వాత పాత్రికేయ వృత్తిలో వున్న ఆర్థిక పరిస్థితులు కళ్ళ ముందు కనపడినా స్వస్థి చెప్పి ఏమైనా చేసుకుందామంటే చేతిలో పెట్టుబడికి డబ్బులు వుండవు.పని చేయాలన్నా చేయలేని పరిస్థితి.కంపినిలో పనిచేసినందుకు యాజమాన్యాలు క్యాలెండర్,వార్షికోత్సవం యాడ్స్ టార్గెట్ పెడతారు.రాజకీయ నాయకులు ఏడాది పాటు వార్తలు రాయించుకొని ,సమావేశాలకు వచ్చేవారికి చిన్న సమోసాలు,కాసింత టీ ఇస్తారు.అసలు విషయానికి వస్తె మాత్రం వారి నోటి వెంట వచ్చే మాట ఒకటే అన్నా ప్రింట్,ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా లో చాలా మంది వున్నారు,అవన్నీ వద్దు ఒక రెండు వేలు తీసుకో అన్నా అని చెప్పడంతో ఆ పాత్రికేయుని పరిస్థితి ఏడాది పాటు నాయకుల కోసం పెట్టిన పెట్టుబడి కళ్ళ ముందు కనపడుతుంది.పై పెచ్చు మీకు జీతాలు లేవు,శ్రమ తప్పా ఆదాయం లేదు అని చిన్న నిట్టూర్పు విడుస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి గౌరవ వేతనం ఇచ్చే విధంగా మాట్లాడుతామని నాయకులు చెపుతూనే వున్నారు,మీడియా వింటూనే ఉంది.ఎన్నికలు వస్తె కోట్లు ఖర్చు పెడతారు.మీడియా ను మూడు,నాలుగు నెలలు వార్తలు రాయించుకుని మహా అయితే 5 వేలు లేదా రెండు వేలు ఇచ్చి సర్దుకుపొండి అని మూడు రోజుల ముందు నాయకులు చెప్పే మాటలు.2024 ఎన్నికలు మీడియా రంగం అయ్యేవిధంగా నేతలు ప్రవర్తించారు.మేనిఫెస్టో లో మాత్రం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని చెప్పే నేతలు 365 రోజులు వార్తల సేకరణలో వున్న మీడియా రంగం పై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.కంపినీల్లో పని చేసినా మీడియా గుర్తింపు కార్డు సైతం అందని ద్రాక్ష పండుగా మారిపోయింది.టార్గెట్స్ అందుకోలేని కొందరు సోషల్ మీడియా ను నమ్ముకున్నారు.ప్రభుత్వ అధికారులు లేకపోతే మీడియా పరిస్థితి దారుణం.ప్రభుత్వాలు మీడియా పై దృష్టి పెడతారని ఆశిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**-రెండవ అదనపు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్, విద్యాశాఖ, గ్రీన్ కోర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల కోర్టు ఆవరణ, ప్రభుత్వ బాలికల కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రావినూతల దుర్గ ప్రసాద్, భూపని వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ నాగమణి, నేషనల్ గ్రీన్ కార్ప్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావినూతల దుర్గాప్రసాద్ అధ్యక్షతన నంద్యాల జిల్లా కోర్టు ఆవరణంలో రెడ్ క్రాస్ సొసైటీ, విద్యాశాఖ, నంద్యాల వైద్యుల సహకారంతో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత దీనిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా కృషి చేయాలని ప్రతి కుటుంబం ఈ విషయంపై ఆలోచించేలా రెడ్ క్రాస్




లాంటి స్వచ్ఛందసంస్థలు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వారు పలు శాఖలను సమన్వయం చేసి ఇంత భారీగా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అలాగే న్యాయవాదుల సంఘం ప్రతినిధులు కోర్టు ఆవరణంలో ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ విద్యాశాఖకు పర్యావరణ పరిరక్షణపై ఎక్కువ బాధ్యత ఉంటుందని, జులై నుండి విద్యాశాఖ, రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛందసంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతామన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ నాగమణి మాట్లాడుతూ.. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమంలో వైద్యులను కూడా భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ 16వ తేదీన నంద్యాల మహిళా వైద్యుల ఆధ్వర్యంలో చెరువు కట్టపై మొక్కలు నాటుతామని, అందరూ హాజరుకావాలన్నారుఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అడిగిన వెంటనే మొక్కలు అందజేసిన జిల్లా ఫారెస్ట్ అధికారి శివశంకర్ రెడ్డి, అలాగే కోర్టు ఆవరణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలఆవరణలో గుంతలు తవ్వించిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డికి, కోర్టు ఆవరణంలో ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఐఎంఏ వైద్యులకు, విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులకు రెడ్ క్రాస్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ రెంటాల మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గసభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, తెలకపల్లి చైతన్య, డిఎఫ్ఓ రాజు నాయక్ నంద్యాల మహిళా వైద్యులు డాక్టర్ నర్మద, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ కార్తిక, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రీన్ కోర్ ప్రతినిధులు శేఖర్ రెడ్డి, శీను, బాపూజీనాయక్, నూర్ భాషా ఆంజనేయులు, రెడ్ క్రాస్ సభ్యులు నయిమ్, సోహెల్ పలువురు న్యాయవాదులు, ఉపాధ్యాయులు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్రే లేదు.

**- పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్. ఎండి రఫీ**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:
జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకపోగా శాంతియుత పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు అరెస్టులు చేశారని ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నీ కాలగర్భంలో కలపడానికి రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది నిరుద్యోగులు ఏకమై జగన్మోహన్ రెడ్డి ఇంటికి సాగనంపారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ తెలిపారు. బుధవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 36వేల ప్రభుత్వ శాఖలోనే పోస్టులు భర్తీ గాని, మెగా డీఎస్సీ గాని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ గాని, ఖాళీగా ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్ భర్తీగాని, 117 జీవో పేరుతో పదివేల ఉపాధ్యాయుల పోస్టులు రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి సర్కార్ తెలుగు మీడియం రద్దు చేయడం కారణంగా 15,000 మంది ఉపాధ్యాయుల పోస్టుల రద్దు అయ్యాయని అన్నారు రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపుగా 9000కు పైగా మిగిల్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కె చెల్లునన్నారు. నిరుద్యోగులపై జగన్మోహన్ రెడ్డి నిరంకుశ విధానాల కారణంగా నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డబోతున్న ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, నిరుద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

## నంద్యాల ఎమ్మెల్యేగా చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు

# శిరసువంచి నమస్కరిస్తున్నా

- -ప్రజలు మాకు ఇచ్చింది అధికారం మాత్రమే కాదు...ఒక ఉన్నతమైన బాధ్యత.
- -మేం పాలకులం కాదు...సేవకులం అనేది మా విధానం.
- -కూటమి కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు.
- -ఎన్నికల ఫలితాలపై ప్రజలకు, భాగస్వామ్య పక్షాలకు, మీడియాకు ధన్యవాదాలు తెలిపిన ఎన్ఎండి ఫరూక్.
- -నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ గారి కార్యాలయంలో ఘనంగా పార్టీ విజయోత్సవ వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:
తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ నంద్యాల పట్టణంలో ఉన్న కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ...
ఐదు సంవత్సరాల దుష్ట పరిపాలనకి ప్రజలు విసిగి వేసారి ఊహించని విధంగా అద్భుతమైన తీర్పును ఇచ్చారని అన్న నందమూరి తారక రామారావ తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో ఏనాడు రుచి చూడనటువంటి విజయాన్ని అందించినటువంటి ప్రజలకు ఫరూక్ ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి కోరుకున్న సందర్భంలోనే అద్భుతమైన మెజారిటీ రావటం చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రానికి పునర్వైభవం వస్తుంది అమరావతి పోలవరం నిర్మాణం దాంతో పాటుగా అభివృద్ధి సంక్షేమం అన్ని జరుగుతాయని ఒక నమ్మకం విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచిన సందర్భంలో అదేవిధంగా ఉమ్మడిగా ఉన్న జనసేన బిజెపి సమిష్టిగా పని చేయటం వలన ఇంత భారీ మెజారిటీ రావటం జరిగిందిని ప్రజలందరికి కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.
అనంతరం నంద్యాల ఎమ్మెల్యేగా నన్ను (ఎన్ఎండి ఫరూక్) భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ఈ విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఈ విజయంతో గర్వం కాకుండా రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం ఉందని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత దాంతో పాటుగా ప్రజలు మా మీద పెట్టుకున్నటువంటి ఆశ నెరవేర్చు విధంగా పరిపాలన ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు అదే డిస్కర్స్ చేశారని ఎందుకంటే ప్రధానంగా ఈ రాష్ట్ర ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో ఆ కోరికలు నెరవేర్చే విధంగా పరిపాలన ఉంటుంది ఎక్కడా కూడా కక్ష కార్పణ్యాలు లేకుండా ప్రజామోదమైనటువంటి పరిపాలన సాగించటం జరుగుతుందని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఫరూక్ తెలిపారు.
అనంతరం నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్ కి మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి నంద్యాల నియోజకవర్గ ప్రముఖులు మరియు వివిధ పార్టీల నాయకులు , అధికారులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పూలమాలలతో శాలువాలతో సత్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సంబరాల్లో శిరివెళ్ల తెలుగుదేశం

**-టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య ప్రముఖులకు సన్మానం**

ఆంధ్ర ప్రగతిశిరివెళ్ల జూన్ 05: ఆళ్లగడ్డ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ గారు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వారియర్ సభ్యులు ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మండల టిడిపి కన్వీనర్ మాజీ ఎంపీపీ, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ని మరియు టిడిపి యువనేత గుంపురమానుదిన్నె ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి ని పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. భూమా అఖిలప్రియ గెలుపు కోసం అహర్నిశలు సమయేమికి నిద్రాహారాలు మరచి శ్రమించి కష్టపడి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి బ్రదర్స్ మధ్యలో సుబ్బరాయుడు పెదరాయుడు మద్దిలేటి నవీన్ కుమార్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహంకారం తలకెక్కితే ఇలాగే జరుగుతుంది: నారా లోకేశ్

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:**
ఏపీ ఎన్నికల్లో చారిత్రాత్మక రీతిలో 135 ఎమ్మెల్యే స్థానాలు, 16 ఎంపీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం తెలిసిందే. చాలాచోట్ల టీడీపీకి భారీ మెజారిటీలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేడు మంగళగిరిలో సమావేశమయ్యారు. అనేక సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి పోరాడారంటూ విజేతలను అభినందించారు. గెలిచామని కాకుండా, ఇకపై ప్రజల కోసమే పనిచేయాలని కర్తవ్య బోధ చేశారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు ఒక గొప్ప



బాధ్యతను తమకు అప్పగించారని, ప్రజలు ఏ నమ్మకంతో ఓటేశారో, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసుకోవడమే టీడీపీ ప్రజాప్రతినిధుల తదుపరి లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా వైసీపీపై వ్యాఖ్యలు చేశారు. అహంకారం తలకెక్కినట్టు ప్రవర్తించారు... 151 సీట్లు కాస్తా 11 అయ్యాయి అని విమర్శించారు.
ఇక, తనపై చాలా పెద్ద బాధ్యతలే ఉన్నాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి ఒకవైపు, తాను యువగళం పాదయాత్రలో గుర్తించిన సమస్యలు మరోవైపు... వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంది అని వివరించారు.
నిన్న ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన మీడియా సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వంలో తన పాత్ర ఏమిటన్నది చంద్రబాబు నిర్ణయిస్తారని వెల్లడించారు.

## వైసీపీ ఓటమి జగన్ నిరంకుశ పాలనకు
# ప్రజలిచ్చిన తిరస్కారం

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:



ఏపీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వైసిపి ఓటమి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలిచ్చిన తిరస్కారంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చేదు పరాభవం ఎదురైంది. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన వల్లే వైసీపీకి పరాభవం జరిగింది. గత ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి చేసిన కక్ష సాధింపు రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పుగా పరిగణిస్తున్నాం. ప్రజా ఉద్యమాలను జగన్ అణిచివేసి పోలీసు రాజ్యం నడిపించారు. ప్రతిపక్ష నేతలపై వేధింపులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు చేశారు. అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసేలా మూడు ముక్కలాట ఆడారు. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు. వ్యవసాయ, సాగునీటి, పారిశ్రామిక రంగాల అభివృద్ధిని విస్మరించారు. విద్యుత్ చార్జీలు, చెత్త పై పన్నుతో సహా అన్ని రకాల పన్నులను విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపారు. అభివృద్ధి అనే మాటను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కించింది. 5 ఏళ్లపాటు నియంతృత్వ, నిరంకుశ, అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డిని ఏపీ ప్రజలు తిరస్కరించారు. ఫలితంగా జగన్ సర్కార్ ఓటమి చవిచూసింది.

## నోటాకి ఓటేయడంపై తగ్గిన ఆసక్తి


**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:**




ఓటర్లలో చైతన్యం వచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకంటే ప్రతి ఎన్నికల్లో లీడర్ల తీరుపై విసుగు చెందిన ఓటర్లు వారి ఓటును నోటాకి గుద్దేస్తుంటారు. దీంతో గెలుపు ఓటముల విషయంలో కాస్త తేడాలొస్తుంటాయి. కానీ, ఈ సారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో అసెంబ్లీ కంటే లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు చైతన్యవంతులైనట్టు స్పష్టం అవుతోంది. అందులో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అయితే నోటాకి చాలా తక్కువగా ఓట్లు పడ్డట్టు ఎన్నికల సంఘం లెక్కలు చెబుతున్నాయి. శాసనసభ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభలో నన్ ఆఫ్ ది ఎబౌ (నోటా) ఓట్లు పెద్దగా ప్రభావం చూపించలేదు. గ్రేటర్ పరిధిలోని నాలుగు లోక్‌సభ స్థానాల్లో కలిపి నోటాకు 27,861 ఓట్లు పోలయ్యాయి. గత లోక్‌సభతో పోలిస్తే ఈసారి నోటా ఓట్లు బాగా తగ్గాయి. 2019లో నోటాకు 41,840 ఓట్లు పోలయ్యాయి. ఓటర్లు నోటాకు బదులు నచ్చిన అభ్యర్థికే ఓటు వేయడమే ఈ తగ్గుదలకు కారణం. గ్రేటర్ పరిధిలో తాజా ఎన్నికల్లో అత్యధికంగా మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్‌లో 13,366 నోటా ఓట్లు పడగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో కేవలం 2,906 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి నోటాకు 17,979 ఓట్ల తేడా వచ్చింది.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి
# నా ప్రత్యేక ధన్యవాదాలు
### : విజయసాయి రెడ్డి





**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 05:**
నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీకి అవకాశం ఇచ్చిన వైఎస్ జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలంటూ ట్వీట్ నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిని చవిచూసిన వైసీపీ సీనియర్ నేత విజయసాయి ఎన్నికల ఫలితాలపై మరోసారి స్పందించారు. నెల్లూరు లోక్‌సభకు పోటీ చేయడానికి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాల తెలియజేస్తున్నానంటూ బుధవారం ట్వీట్ చేశారు. జయాపజయాలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి, నెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తానంటూ నెల్లూరు ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఇక నెల్లూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసిన తనకు మద్దతు ప్రకటించి, సహాయ సహకారాలు అందించిన నెల్లూరు ప్రజానీకానికి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు విజయసాయి రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బుధవారం స్పందించారు.

## చంద్రబాబు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు..
## జగన్ మేనమామ సంచలన ఆరోపణలు

ఆంధ్ర ప్రగతి కమలాపురం జూన్ 05:




ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి చంద్రబాబు నాయుడు గెలిచారని జగన్ మేనమామ, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. సింగపూర్‌లో కూర్చొని టెక్నికల్‌గా ట్యాంపరింగ్ చేశారని తెలిపారు. బార్‌కోడ్‌ల ద్వారా ఇలా చేశారంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. త్వరలో నే దీనిపై క్లారిటీ వస్తుందన్నారు. టీడీపీ అధినేత వ్యవస్థలను మేనేజ్ చేసి ఇదంతా నడిపించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్కామ్ జరిగిందన్నారు. దీనిపై త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని రవీంద్రనాథ్ రెడ్డి చెప్పారు.

# వ్యవసాయ అధికారులు రైతులకు విత్తనాలుఎరువులను సరఫరాచేయాలి

### -నకిలీ సీడ్స్ విత్తనాల ముఠా నాయకుడు పోచా బ్రహ్మానంద రెడ్డి ని రైతులు ప్రజలు ఓడించి ఇంటికి సాగనంపినందుకు ధన్యవాదములు.
### -నకిలీ సీడ్స్ విత్తనాల ముఠా నాయకుని పైనజిల్లా అధికారులు అక్రమాలను వెలికి తీయకపోతే ఇంటిని ముట్టడిస్తాం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**
నంద్యాల జిల్లాలో సకాలంలో వ్యవసాయ అధికారులు రైతులకు విత్తనాలు ఎరువులను సరఫరా చేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా తో పాటు ఇతర రాష్ట్రాలకు పార్లమెంటు మెంబర్గా అధికారం అడ్డుపెట్టుకొని నకిలీ సీడ్స్ విత్తనాలను అన్ని రాష్ట్రాలకు సరాపర చేసి కోట్లు గడించి అధికారంలోకి రావాలని తపనతో నంద్యాల పార్లమెంటు ఎన్నికలలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులు ప్రజలు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయినవాళ్లు. అతడి ఆసుపత్రికి అడ్డుగా ఉన్నారని బొగ్గు లేను లో ఉన్న ఇళ్లను కూల్చుగొట్టిన ప్రజలు ఓడించి ఇంటికి సాగనంపడం జరిగిందని జిల్లా కలెక్టర్. వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాల ముఠా నాయకుడు పోచ బ్రహ్మానంద రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టకపోతే ఆయన ఇంటిని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరించారు.

స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోటా. రాముడు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. డి శ్రీనివాసులు. సిపిఐ సీనియర్ నాయకులు. సంజీవులు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి. ప్రభాకర్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్. జిల్లా కోశాధికారి.ఏ సురేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు.మాట్లాడుతూ

నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యుడు నకిలీ విత్తనాల ముఠా నాయకుడు పోచ బ్రహ్మానంద రెడ్డి నకిలీ విత్తనాలు తయారు చేయడంలో సిద్ధహస్తుడని అవినీతి వ్యవసాయ అధికారులను అడ్డుపెట్టుకొని నంద్యాల జిల్లాలో కాకుండా ఆంధ్ర రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా నకిలీ విత్తనాలను సరాపర చేసిన ఘనుడని విమర్శించారు.

నంద్యాల జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు వేల మంది ఉన్నారని వారిని ఆదుకోవడంతో కోకుండా వారిని పరామర్శించిన సందర్భాలు కూడా లేవని నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ అతని అక్రమాలను వెలికి తీసిన వ్యవసాయ అధికారులకు అవినీతికి పాల్పడి తాను తందానా అంటే అధికారులు కూడా తందానతానా అంటూ రైతులను నట్టేట ముంచారని ఇవన్నీ గుర్తించిన రైతులు ప్రజలు అతనిని ఇంటికి సాగే నంపేందుకు ఓడ గొట్టటం జరిగిందని వ్యవసాయ అధికారులకు స్పందించి ప్రజా బ్రహ్మానందరెడ్డి నకిలీ విత్తనాల ఫ్యాక్టరీలపై దాడి చేసి అతనిపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో ఇంటిలి ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కూటమి విజయ సంబరాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:
తెలుగుదేశం, జనసేన ,భారతీయ జనతా పార్టీల కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘన విజయం సాధించిన సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన, క్రీడా కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ రవి కృష్ణ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను కలిసి, శాలువా, గజమాలతో సత్కరించి అభినందించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ



నూతన ప్రభుత్వం ప్రజాగళం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ తో సహా అన్ని అమలు చేసి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని,ఉద్యోగ అవకాశాలు పెంచి యువత ఆశలు నెరవేరుస్తుందని, సుపరిపాలన అందిస్తుందని, వివిధ వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆ దిశలో కాబోయే నూతన ముఖ్యమంత్రి, జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, జన సేనాని పవన్ కళ్యాణ్ , యువ గళం నారా లోకేష్ ,కాబోయే మంత్రివర్యులు ఫరూక్ లు కృషి చేస్తారని అన్నారు.
ఈ కార్యక్రమం లో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ వి రమణయ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి సోమేశుల నాగరాజు, ప్రముఖ రంగ స్థల, సినీ, టీవీ నటుడు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు పసుపులేటి జనార్ధన్, శివరామిరెడ్డి తెలుగు దేశం యువత,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నుగెలిపించిన పిఠాపురం ప్రజలకు నంద్యాల జనసేన నాయకుల ప్రత్యేక కృతజ్ఞతలు.

### -నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఘనవిజయానికి రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు
### - పిడతల సుధాకర్ పబ్బతి రవికుమార్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:
రాష్ట్రంలో మే 13వ తేదీ జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి పొత్తుల్లో భాగంగా ఎన్డీఏ కూటమి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై పోటీ చేశారు న్యాయానికి అన్యాయానికి మధ్య ధర్మ యుద్ధం జరిగింది జగన్ రాక్షస పాలనను అంతమొందించాలని పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన పిలుపులు ప్రజలు స్పందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా భూస్థాపితం చేశారు. కూటమి పొత్తులో భాగంగా రాష్ట్రంలో జనసేనకు 21 సీట్లను కేటాయించారు పిఠాపురం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయగా పిఠాపురం ప్రజలు 70.279 ఓట్ల మెజారిటీతో గెలిపించారు రాష్ట్రంలో 21 స్థానాలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఘన విజయం సాధించారు. అలాగే రాష్ట్రంలో ఒత్తులు భాగమైన టిడిపి 135 స్థానాలు బిజెపికి 08 స్థానాలు గెలుచుకున్నారు నంద్యాలలో టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎన్ఎండి ఫరూక్ విజయానికి తీవ్ర కృషి చేసి ఘన విజయానికి తోడ్పడిన జనసైనికులు రాష్ట్రంలో పవన్ కళ్యాణ్,నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ఘన విజయానికి నంద్యాల పట్టణంలో జనసేన నాయకులు పిడతల సుధాకర్ పబ్బతి రవికుమార్ వారి మిత్రబృందం ఘనంగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పిడతల సుధాకర్ ఉందోత్సవాల మధ్య ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పును కోరుకుంటూ ఐదేళ్లపాటు సాగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను ప్రజలు తరిమి కొట్టారని అభివృద్ధి అంటే బటన్ నొక్కడం కాదని ప్రజలు నిరూపించారని పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు పాలనను ఆహ్వానించారని రాష్ట్ర ప్రజలకు ఇప్పటినుండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తారని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావడం అమరావతిలో రాజధాని నిర్మించడం రాష్ట్రంలో నీటి వనరులు పుష్కలంగా పెంచడం రాష్ట్ర అభివృద్ధికి ఆదాయ వనరులు పెంచడం రైతులకు అండగా ఉంటూ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాలను అందిస్తూ నూతన వరవడిని సృష్టించబోతున్నారని జనసేన నంద్యాల నాయకుడు పిడతల సుధాకర్ అన్నారు. నంద్యాల తెలుగుదేశం పార్టీకి తిరుగులేని మెజారిటీతో ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల పార్లమెంటుకు బైరెడ్డి శబరమ్మను గెలిపించినందుకు నంద్యాల నియోజక వర్గం ప్రజలకు జనసేన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 17వ లోక్‌సభ రద్దు

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జూన్ 05:
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ బుధవారం 17వ లోక్‌సభను రద్దు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ఫలితాల అనంతరం పరిసమాప్తం అయింది. ఈ దశలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యపు కేంద్ర మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ప్రస్తుత లోక్‌సభను రద్దు చేసినట్లు రాష్ట్రపతిభవన్ వర్గాలు ఆ తరువాత అధికారిక ప్రకటన వెలువరించాయి. బుధవారం మోడీ అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. తక్షణమే సభను రద్దు చేయాలని, రాజ్యాంగయుతంగా తదుపరి సభ ఏర్పాటుకు వీలు కల్పించాలని పేర్కొంటూ కేబినెట్ సలహా వెలువరించింది. దీనిని రాష్ట్రపతి ఆమోదించారని , రాజ్యాంగంలోని ఆర్టికల్ 85 అధికరణల ప్రకారం తమకు సంక్రమించిన అధికారాల మేరకు సభ రద్దు అయిందని ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ గడువు ఈ నెల 16తో ముగుస్తుంది. ఈ లోగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. బుధవారం ఉదయం ప్రధాని మోడీ రాష్ట్రపతిభవన్‌కు వెళ్లి తమ రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దీనిని



ఆమోదించిన రాష్ట్రపతి తదుపరి ప్రభుత్వ ఏర్పాటు అయ్యేవరకూ పదవిలో ఉండాలని మోడీకి సూచించారు. ఈ దశలో మోడీ ఆపద్ధర్మ ప్రధాని అయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఏకు మెజార్టీ స్థానాలు వచ్చాయి.